




దిన పత్రిక

# తొలి సమయం


వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 356 సోమవారం 23-12-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


# 'తగ్గేదేలా!

- ముదురుతున్న తొక్కిసలాట వివాదం
- నిర్లక్ష్యానికి సాక్ష్యాలివిగో!
- అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రానివ్వొద్దని ఆదేశిస్తూ
- సీవి లేఖ.. అయినా పట్టించుకోని యాజమాన్యం
- మహిళ చనిపోయిందన్నా స్పందించని అర్జున్
- సంధ్య థియేటర్ ఘటనపై ప్రజెంటేషన్ ఇచ్చిన
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్




**హైదరాబాద్ సిటీ, డిసెంబరు 22:** పుష్ప–2 సినిమా ప్రీమియర్ షో సంద ర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట, మహిళ మృతిపై ఎవరి వాదనలు వారు చెబుతున్నారు. థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందిందని, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని, థియేటర్ నుంచి వెళ్లిపోవాలని స్వయంగా పోలీసు ఉన్నతాధికారులు వెళ్లి అల్లు అర్జున్‌కి చెప్పినా ఆయన అక్కడి నుంచి వెళ్లలేదని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారు. చివరికి పోలీసు ఉన్నతాధికారులే వెళ్లి ఆయ న్ను బయటకు తీసుకెళ్లాల్సి వచ్చిందన్నారు. అలాగే ఆయన వెళ్లిపోయేటప్పుడు కూడా కారు రూఫ్ నుంచి బయటకు వచ్చి చేతులు ఊపారని సీఎం వెల్లడించారు. కానీ, అల్లు అర్జున్ మాత్రం తనకు థియేటర్ వద్ద మహిళ చనిపోయిన సంగతి ఎవరూ చెప్పలేదని మీడియా సమావేశంలో తెలిపారు. మహిళ మరణించిన విషయం మరుసటి రోజు ఉదయం 10 గంటలకు తనకు తెలిసిందన్నారు. తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని, వ్యక్తిత్వ హననం చేస్తున్నారనీ చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4న రాత్రి సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందనే దానిపై ఆదివారం వీడియోల తో సహా 'మినిట్ టు మినిట్' వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మీడియాకు చూపారు. ఆ రోజు రాత్రి 9 నుంచి 12 గంటల వరకు జరిగిన ఘటనలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పుష్ప–2 ప్రీమియర్ షో చూడడానికి అల్లు అర్జున్ థియేటర్‌కు రావద్దని పోలీసులు స్పష్టంగా చెప్పారన్నారు. ఆయన రాకకు అనుమతి ఇవ్వలేదని.. ఈ విషయాన్ని థియేటర్ యాజమాన్యం అర్జున్‌కు చెప్పారో, లేదో తమకు తెలియదని అన్నారు. తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకొని ముందుకెళ్తామని తెలిపారు. ప్రస్తుతం సంధ్య థియేటర్ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎక్కువగా మాట్లాడలేనని సీపీ ఆనంద్ అన్నారు. అయితే వీఐపీలు, వీవీఐపీల వద్ద ఉండే బౌ న్సర్లు, బౌన్సర్లను సరఫరా చేసే ఏజెన్సీలను హెచ్చరించారు. జనాన్ని అడ్డగోలుగా తోసేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. బౌన్సర్లను పెట్టుకున్న వారిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న పోలీసులను తోసినా, వారిపై చెయ్యి వేసినా వదిలిపెట్టబో మన్నారు. సంధ్య థియేటర్‌లో పోలీసులను బౌన్సర్లు తోసేసినట్లు వీడియో ఫుటేజీలు ఉన్నాయన్నారు.


## దాడి శాంతి భద్రతల వైఫల్యమే: కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ సిటీ, డిసెంబరు 22:** సినీ హీరో అల్లు అర్జున్ నివాసంపై రాళ్ల దాడి జరగడం శాంతి భద్రతల వైఫల్యమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సినీ పరిశ్రమను, కళాకారులను లక్ష్యంగా చేసుకోవడం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడిని కాంగ్రెస్ స్పాన్సర్ చేసిందా? లేక మద్దతు ఇచ్చిందా? అని కిషన్‌రెడ్డి ఆదివారం ఎక్స్‌లో ప్రశ్నించారు.

## వైద్యసేవల హబ్‌గా నిజామాబాద్ జిల్లా


**ఎంసీహెచ్, క్రిటికల్ కేర్ యూనిట్‌లను ప్రారంభించిన మంత్రి దామోదర**



**నిజామాబాద్ అర్బన్, డిసెంబరు22:** నిజామాబాద్ జిల్లాను వైద్యసేవల హబ్‌గా తీర్చిదిద్దాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో రూ.38.75 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎంసీహెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లను ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్సీ మహేషకుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ధన్‌పాల్, కలెక్టర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిర్వహణ పరమైన లోపాలను సరిదిద్దుకొని వచ్చే ఉగాది నాటికి వంద రోజుల ప్రణాళికతో పని తీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా పని చేయాలని అధికారులకు సూచించారు.

## ఈసీ సమగ్రతను దెబ్బతీసే కుట్ర

**సీసీటీవీ ఫుటేజ్, వీడియోలు ఇవ్వొద్దనడంపై ఖర్గే ఆగ్రహం**



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) సమగ్రతను మోదీ ప్రభు త్వం నాశనం చేస్తోందని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. ఎన్నికల నిర్వహణకు సంబం?ధించిన ఎలక్ట్రానిక్ సమాచారమైన సీసీటీవీ ఫుటేజీ, అభ్యర్థుల వీడియో రికార్డులను ప్రజల తనిఖీ నిమిత్తం ఇవ్వాల్సిన పనిలేదంటూ కేంద్ర న్యాయశాఖ నిబంధనలను సవరించడాన్ని రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. 'తొలుత ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్ నుంచి వారు భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలున్నా.. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా అడ్డుకున్నారు. క్వాసీ–జ్యుడీషియల్ సంస్థ అయిన ఈసీ.. స్వతంత్రంగా వ్యవహరించడం లేదనడానికి ఇది మరో రుజువు' అని ఖర్గే పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయాన్ని కోర్టులో సవాల్ చేస్తామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు.

## మెడికల్ కోర్సుల మిగిలిన సీట్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించండి

**విలువైన సీట్లు వృథా కాకూడదు.. ఎంసీసీకి సుప్రీం ఆదేశాలు**



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. నీట్ అయిదో విడిత కౌన్సెలింగ్ తరువాత కూడా అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో సీట్లు మిగిలితే వాటి భర్తీకి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించింది. ఈ నెల 30న అయిదో విడత కౌన్సెలింగ్ ముగియనుండడం గమనార్హం. ఈ ఒక్కసారికి ప్రత్యేక సందర్భంగా పరిగణించి ఈ ఆదేశాలు ఇస్తున్నట్టు పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌ల ధర్మాసనం మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ)కి ఆదేశాలు ఇచ్చింది. మిగిలిన సీట్లకు కూడా విడి/ప్రత్యేక (స్ట్రే/స్పెషల్) కౌన్సెలింగ్ నిర్వహించాలంటూ దాఖలైన పిటిషన్లపై జరిపిన ధర్మాసనం ఈ నిర్ణయాన్ని వెలువరించింది. కేవలం వెయింటింగ్ లిస్టులో ఉన్న అభ్యర్థులనే కౌన్సెలింగ్ చేసి సీట్లు కేటాయించాలని పేర్కొంది.

# కువైత్‌తో భారత్‌కు చారిత్రక సంబంధాలు

- 1961 వరకూ భారత కరెన్సీ చలామణి - వివిధ రంగాల్లో 10 లక్షల మంది భారతీయులు
- కువైత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఇంటర్వ్యూ - మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం



**హైదరాబాద్ సిటీ, డిసెంబరు 22:** గల్ఫ్ దేశం కువైత్‌తో భారతదేశానికి చారిత్రక సంబంధాలున్నాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఫైలకా ద్వీపంతో ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన వ్యాపార సంబంధాల గురించి చరిత్ర వివరిస్తోందని.. 1961 వరకు కూడా కువైత్‌లో భారత కరెన్సీ చట్టబద్ధంగా చలామణిలో ఉండేదని గుర్తుచేశారు. ఇది ఇరు దేశాల మధ్య సమైక్యతకు నిదర్శనం కాగా.. ఇప్పుడు కూడా కువైత్‌కు భారతదేశం సహజ వాణిజ్య భాగస్వామిగా ఉందన్నారు. ఇరుదేశాల మైత్రీబంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు సాంకేతికత మొదలు రక్షణ దాకా.. ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శనివారం కువైత్ చేరుకున్న ప్రధాని మోదీ, ఆదివారం కువైత్ రాజు, యువరాజుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కువైత్ వార్తా సంస్థ(కునా)కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు..

### భారతీయులే గొప్ప వనరులు

కువైత్‌తోపాటు.. గల్ఫ్ సహకార దేశాల్లోనూ అభివృద్ధిలో 90 లక్షల మంది భారతీయులు పాలుపంచుకుంటున్నారు. ఒక్క కువైత్‌లోనే 10 లక్షల మందితో అతిపెద్ద భారతీయ కమ్యూనిటీ ఉంది. మౌలిక సదుపాయాల రంగంలో ప్రాజెక్టుల అమలులో వీరి పాత్ర కీలకం. కువైత్ ఇన్వెస్టమెంట్ అథారిటీ కూడా భారత్‌లో పెద్దఎత్తున (2023లో 10 బిలియన్ డాలర్లు) పెట్టుబడులకు ఆసక్తి చూపుతోంది. ఇప్పుడు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా చర్చలు జరిగాయి. భారత్ విజన్–2047 (అమృత్‌కాల్ మహోత్సవ్), న్యూ కువైత్–2035 దార్శనిక లక్ష్యాలను సాధించేందుకు ఇరుదేశాలు పరస్పర సహకారాన్ని అందించుకుంటాయి. భారతీయ వ్యాపారులు, ఇంజనీర్లు, నర్సులు.. ఇలా వివిధ రంగాల వారు కువైత్‌కు గొప్ప వనరులుగా ఉన్నారు. ఇప్పటికే భారత అవసరాల్లో 3% ఇంధనాన్ని కువైత్ సరఫరా చేస్తోంది. ఈ రంగంలో గత ఏడాది 10 బిలియన్ డాలర్ల మేర దిగుమతులు జరిపాం. మాకు చమురు దిగుమతి పరంగా కువైత్ ఆరో అతిపెద్ద దేశం. లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ సరఫరా విషయంలో నాలుగో అతిపెద్ద దేశం. సాంస్కృతికంగానూ ఇరుదేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగుతున్నాయి. గల్ఫ్ దేశాల్లో.. ముఖ్యంగా కువైత్‌లో భారతీయ సినిమాలకు విశేష ఆదరణ ఉంది. కువైత్ టీవీలో కూడా వారంలో మూడు షోలు భారతీయ సినిమాలు, నటులకు సంబంధించి ఉంటున్నాయని ఇక్కడి అధికారులు నాకు వివరించారు. 'నమస్తే కువైత్' పేరుతో కువైత్ నేషనల్ రేడియో హిందీ కార్యక్రమాలను ప్రసారం చేయడం, నా 'మన్ కీ బాత్' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరం. కొవిడ్ సమయంలోనూ గల్ఫ్ దేశాలకు భారత్ టీకా మైత్రితో సహకారం అందజేసింది. 100కు పైగా దేశాలకు భారత్ వ్యాక్సిన్లను, వైద్య సామగ్రిని అందజేసింది.

### యుద్ధాల్లో శాంతిమంత్రం

రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలోనూ.. ఇజ్రాయెల్–హమాస్, హిజ్బుల్లా ఘర్షణల్లోనూ భారత్ శాంతిని కోరుకుంది. గాజాలో 70 టన్నులకు పైగా మానవతా సాయాన్ని పంపించాం. గత నెలలో 65 టన్నుల ఔషధాలను అందజేశాం. రెండేళ్లలో యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏకు 10 మిలియన్ డాలర్ల మేర విరాళాలిచ్చాం.

### మోదీకి అత్యుత్తమ పురస్కారం

ప్రధాని మోదీని కువైత్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్–కబీర్'తో సత్కరించింది. కువైత్ రాజు షేక్ మిశాల్ అల్–అహ్మద్ అల్–జాబేర్ అల్–సబా ఆదివారం మోదీకి ఈ అవార్డును అందజేశారు. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజ కుటుంబ సభ్యులకు కువైత్ ఈ పురస్కారాన్ని అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ బుష్ తదితరులు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## నవోదయ స్కూళ్లకు స్థలం కేటాయించండి

**ముఖ్యమంత్రిని కోరిన బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్**

**ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో సీఎంను కలిసిన ఎంపీ**

**హైదరాబాద్, డిసెంబరు 22:** నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయ స్కూళ్ల ఏర్పాటు కోసం 20 ఎకరాల చొప్పున స్థలాలు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో ఆదివారం ఆయన్ను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో పాటుగా ధర్మపురి అరవింద్ కలిశారు. ఇటీవల జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో నవోదయ స్కూళ్లను ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిన నేపథ్యంలో సీఎం రేవంత్‌ను వారు కలిసి 2 స్కూళ్లకు చెరి 20 ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. అదే విధంగా జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం మంజూరయ్యే దశలో ఉందని, దీనికి కూడా స్థల అన్వేషణ చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. కాగా.. నిజామాబాద్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులపైనా సీఎం రేవంత్, ధర్మపురి అరవింద్ ఈ సందర్భంగా మాట్లాడుకున్నారు. మాధవ్‌నగర్ ఆర్వోబీని కేంద్రం మంజూరు చేసిందని, నిర్మాణ వ్యయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరించాల్సి ఉందన్నారు. అడివి మామిడిపల్లి ఆర్వోబీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైందని, అయితే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఆ నిధులను ఇతర పనులకు మళ్లించారిని వివరించారు. కంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, తాను చేసిన విజ్ఞప్తుల పట్ల సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారని ధర్మపురి అరవింద్ ఓ ప్రకటనలో వెల్లడించారు.

# అయ్యప్పస్వామి ఆశీర్వాదం నర్సంపేట నియోజకవర్గానికి ఉండాలి

**- తెలంగాణ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలి - శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**

**తొలి సమయం నర్సంపేట డిసెంబర్ 22:**
హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో నర్సంపేట నియోజకవర్గం ప్రజలు తెలంగాణ రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని నర్సంపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ దొంతి మాధవ రెడ్డి గారు అన్నారు.నర్సంపేట శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ మండల పూజ మహోత్సవాల్లో భాగంగా అయ్యప్ప స్వామి







పడిపూజ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, సూర్య యాగం, వరుణ యాగం, అయ్యప్ప స్వామి అభిషేకం పడిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా నియోజకవర్గ ప్రజలంతా అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని అన్నారు పంటలు విరివిగా పండి అధిక దిగుబడి రావాలని ప్రజలంతా ఆర్థిక అభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు అనంతరం దేవాలయ పునర్నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన దాతలను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవాలయ కమిటీ పడిపూజ అన్నదాన దేవాలయ నిర్మాణ దాతలు అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**భారత జాతీయ మహిళా సమాఖ్య**




**తొలి సమయం వనపర్తి డిసెంబర్ 22**
ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, గీత, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పి కళావతమ్మ డిమాండ్ చేశారు. వనపర్తి ఆఫీస్ లో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రేషన్ కార్డుల పై సంక్రాంతికి సన్నబియ్యం ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని ముందుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. సన్న బియ్యం మళ్ళీ కార్డులు ఉన్న వారికే ప్రయోజనం ఉంటుందని, కార్డులు లేని వారి సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే కార్డులు కలిగిన వారి కుటుంబాల్లో పిల్లలు పెరిగి పెద్దవారయ్యారని వారి పేర్లను కార్డుల్లో చేర్చాలని ఏళ్లుగా అడుగుతున్న పట్టించుకోవటం లేదన్నారు. పాత కార్డులో వారి పేర్లు చేర్చాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మహిళకు రూ. 2500 ఇవ్వాలని, పెరిగిన మహిళా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. మహిళా ప్రయాణికులను ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు చిన్నచూపు చూస్తున్నారని, స్టేజీల్లో మహిళలు కనిపిస్తే బస్సులు ఆపడం లేదన్నారు. బస్సులో సీట్ల కొరకు అడిగితే ఉచిత ప్రయాణికులకు సీట్లు ఎందుకని ఎగతాళి చేస్తున్నారని ఇది కాదన్నారు. ఫిర్యాదు చేస్తే అటువంటి సిబ్బందిపై చర్య తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. చట్టసభల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ప్రస్తుతం చట్టం తెచ్చిన 33% రిజర్వేషన్లను కూడా షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు బాలికలపై హత్యాచారాలు, వేధింపులు పెరిగాయి అన్నారు. నేరాలు చేసిన వారిపై కేసు నమోదు చేసిన శిక్షలు పడటం లేదని, నేరస్తులకు చట్టాలంటే భయం ఉండటం లేదన్నారు. కేసుల్లో శిక్షలు పడే విధంగా సరైన సాక్షాధాలను పోలీసులు కోర్టులో సమర్పించాలన్నారు. మహిళలు సంఘటితంగా గ్రామ కమిటీలను నిర్మించుకోవాలని కోరారు. ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా కార్యదర్శి గీత, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, శిరీష, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం

**బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.ప్రకాశ్ రెడ్డి**

**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్22**
పెదవంగర మండలంలోని అవుతాపురం గ్రామంలో బూత్ కమిటీ ఎన్నికల సమావేశం మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్ సభాధ్యక్షతన జరిగింది.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు గ్రామంలో ప్రజలతో మమేకమై పనిచేయాలని, ప్రజలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకోవాలని అప్పుడే ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుంది అని తెలిపారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపి అత్యధిక స్థాయిలో బీజేపీ విజయానికి క్రృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల ధశమంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు,దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, తొర్రూరు అర్బన్, రూరల్ మండలం అద్యక్షులు పల్లె కుమార్, బొచ్చు



సురేష్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రాంబాబు,సోషల్ మీడియా కో కన్వీనర్ కట్టోజు భాస్కరా చారి,మండల ప్రధాన కార్యదర్శి ఎం.రాము, బూత్ కమిటీ అధ్యక్షులు రాసాల రంజిత్,కోట కుమార్ స్వామి,చాట్ల వీరస్వామి,పనికర యాకయ్య,హరీష్,రాజు, నారాయణ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి మంత్రి తుమ్మల



**తొలి సమయం ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 22:**
కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఈరోజు క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ, అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కార్పోరేటర్లు కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయకులు సాధు రమేష్ రెడ్డి, పాలెపు వెంకటరమణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో సంగీత దర్శకులు బోలె సందడి

**మానుకోట ఉద్యమాల కోట, కళామతల్లి పుట్టినింటికి ప్రతీకగా నిలుస్తోంది : ప్రొడ్యూసర్ మల్లిక్**



**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ డిసెంబర్22:**
మానుకోట జిల్లా పెనుగొండ గ్రామ ముద్దుబిడ్డ సినీ సంగీత దర్శకుడు బోలె అత్యంత ఆసక్తిగా, మానుకోట తొలితరం కళాకారుల మధ్య సందడి చేసారు. జిల్లా కేంద్రం లోని నాగార్జున కాలనీ లో కళాకారులు ప్రభుత్వ ఉపాధ్యాయులు సినీ గాయకులు మల్లేష్ తన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి బోలె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్బంగా 1984 నాటి కాళాకారులు బూర్గుల లక్ష్మణ్ కవి గాయకులు ప్రేమ్ చంద్ కొామెర వెంకన్నలు సీనియర్ జర్నలిస్ట్ కవిగాయకులు వేముల అయోధ్య రామయ్య. బండ వెంకన్న పబ్బతి సుధాకర్ కాటమ రాజు ల తో మాటా మంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.. చిన్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.. ప్రేమ్ చంద్, బూర్గుల లక్ష్మణ్ తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యాని గుర్తుచేశారు. మ్యూజిక్ డైరెక్టర్ చక్రి అవుట్ స్టాండ్ సంగీత దర్శకుడు అని తెలంగాణ స్టేట్ ఆవిర్భవం జరిగాక చక్రి లోటును ఎవరు భర్తీ చేయలేమని అన్నారు.. ప్రభుత్వసారాయి దుకాణం ప్రొడ్యూసర్ మల్లిక్ మాట్లాడుతూ.. కళామతల్లి కి పుట్టినిల్లు కు మానుకోట ప్రతీక మానుకోటలో నా సినిమా షూటింగ్ ఎక్కువ భాగం జరిగింది అన్నారు, అది అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. దివంగత సంగీత దర్శకుడు చక్రి ది ప్రత్యేక వరవడి, శైలితో కూడిన భాణీ, సంగీతం అని,ఆయనకు ఆయనే సాటి అన్నారు.ఈ ప్రాంత సంగీత దర్శకులు భీమ్స్ గొప్ప తనాన్ని ఫీల్డ్ పై అతనికి ఉన్న డెడికేషన్ ను గుర్తుకు చేసారు.. మానుకోటలో కళాకారులకు ఒక వేదిక ఏర్పాటుచేసి అప్పటి కళా కారులను ప్రజలకు పరిచయం చేసే ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రేమ్ చందు బూర్గుల లక్ష్మణ్ పాడిన పాటలను మరొాక్కసారి పాడి వినిపించారు..ఈ కార్యక్రమం లో సామాజిక కర్త బాలు నాయక్

**శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులు బస్సు సౌకర్యాన్ని**

# సద్వినియోగం చేసుకోండి

**సీనియర్ గురుస్వామి నిమ్మల శేఖర్**

**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 22**



శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులు తొర్రూరు నుండి శబరిమలై వెళ్లేందుకు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ గురుస్వామి నిమ్మల శేఖర్ విజ్ఞప్తి చేశారు. నిమ్మల శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం డిసెంబర్ 22 నుండి జనవరి 8వ తేదీ వరకు శబరిమల వెళ్లే ప్రత్యేక రైలు రద్దు అయినవి... కావున శబరిమల వెళ్లడానికి రైలు కోసం ఎదురుచూస్తున్న అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అయ్యప్ప భక్తులు ఈ విషయాన్ని గమనించి డిసెంబర్ 29 న 7 రోజులు ట్రిప్ 8000/- జనవరి 9 న 10 రోజుల ట్రిప్ 9000/- బిక్ష, అల్పాహారం సవకార్యములు కల్పించడం జరిగిందని అయ్యప్ప భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్సు సౌకర్యాన్ని విని యోగించు కోవాలనుకునే అయ్యప్ప భక్తులు 9704602957 సెల్ నెంబర్ ను సంప్రదించాలని నిమ్మల శేఖర్ కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 22**
రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బొమ్మినేని రవీందర్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి - సందీప్ రెడ్డి ల వివాహం ఆదివారం తొర్రూర్ రామ ఉపేందర్ గార్డెన్స్ లో జరుగగా వేడుకలో మాజీ ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నేత పరుపటి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్, ఏల మంచి శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ కమీషనరేట్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన

# తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్



**తొలి సమయం కరీంనగర్ డిసెంబర్ 22:**
కొత్తపల్లి నందు తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆదివారంనాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారానన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్ మరియు జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు. హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి , ఇన్స్పెక్టర్ శ్రీలత , ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డే మా రియల్ హీరో.. తడాక చూపిస్తాం

**- సినిమా హీరో పై ఉన్న మమకారం మనుషుల పై ఉండక పోవడం దారుణం**

**- తొక్కిస లాట లో తల్లి చనిపోయింది, కొడుకును పారామర్శించని నిర్మాతల్లో మనిషి బ్రతికి ఉన్నడా!**

**- శాసనసభ్యులు నాయిని రాజేందర్**



**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 22:**
సి ఏం రేవంత్ రెడ్డి మా రియల్ హీరో అని రోబోయే రోజుల్లో మా తాడాక చూపేడుతాం అని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ....సి ఏం రేవంత్ రెడ్డి మా రియల్ హీరో అన్నారు. భవిష్యత్తులో తాడాక చూపేడుతాం అన్నారు.. దొంగల ముఠా గుడ్డలు ఊడాబీకి వాళ్ళ నిజస్వరూపాలు తెలంగాణా ప్రజల్లో ఎండ గట్టిన ఘనత కారణ జన్ముడు సి ఏం రేవంత్ రెడ్డికి దక్కింది అన్నారు.పుష్ప సినిమాలో చనిపోయిన బాధిత కుటుంబానికి ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు సినిమా చూడటానికి వెళ్ళిన కుటుంబంలో మహిళా చనిపోతే ఇప్పటి వరకు హీరో కాని నిర్మాత కాని వారిని ఇంతవరకు పరమర్శించక పోవడం దుర్మార్గం.అన్నారుకనీసం హాస్పిటల్ ఉన్న ఆ బాలున్ని దగ్గరరికి కూడా వెళ్ళలేదుఅన్నారుబాధితులను వెళ్లి కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదుమానవత్మం లేని ఇలాంటి వాళ్ళను అరెస్ట్ చేస్తే నీచంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారు.అన్నారు.ఒక్క పూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖలంత క్యు కడుతున్నారు అన్నారు క్యూ కట్టిన సిని ప్రముఖుల్లో ఒక్కరైన ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు.అన్నారు పుష్ప సినిమాలో చనిపోయిన బాధిత కుటుంబానికి ఇంతవరకు పరామర్శించక పోవడం దుర్మార్గం అన్నారుబాధితులను వెళ్లి కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదు అన్నారు అల్లు అర్జున్ వ్యవహార శైలి చూస్తే సిగ్గేస్తుంది...అన్నారు ప్రాణాలు పోయినా పశ్చాత్తాపం లేకుండా మాట్లాడుతున్నాడుఅన్నారు. నీ స్థాయి తగ్గించాల్సిన అవసరం మాకు లేదు...మనిషి ప్రాణం పోయినా లెక్కలేదా అని ప్రశ్నించారు.ఊర్లో పెళ్లికి కుక్కల హాడావుడి అన్నట్టు ప్రతిపక్షాలు మాట్లాడుతున్నారని అన్నారు

**బిజెపి అడ్డగోలుగా జీఎస్టీ పెంచుతుంది**
దానిపైన కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడకపోవడం సిగ్గుచేటుఅన్నారు. బిజెపి నాయకులకు జీఎస్టీ మీద సోయి లేదు 100 రూపాయల పాప్కాన్ మీద జిఎస్టి 50 రూపాయలు పోతే సామాన్యుల వరకు ఏ విధంగా ఉంటుంది అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో వెళ్లలేదు అన్నారు కేవలం డబ్బు సంపాదించుకోవడానికి ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసుకోవడానికి పది సంవత్సరాల కాలం సరిపోయింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి పేదవాడికి అందుతుంది బిఅరెస్ నాయకులను భగవంతుడు కూడా కాపాడలేరు...అన్నారు. అసెంబ్లీ లో మాట్లాడమంటే రోజుకో వేషం వేస్తూ పబ్బం గడిపారు అన్నారు. మీ అబద్ధాలు ప్రజలు నమ్మరు...మీరు చరిత్ర హీనులిగా మిగిలిపోతారు అన్నారు మాజీ మంత్రి మాజీ పీసీసీ అధ్యక్షులు మాట్లాడిన అఖిలు మాకు ఎంతో బాధ కలుగుతుంది పొన్నాల లక్ష్మయ్య మీద మాకు అపారమైన గౌరవం ఉంది కానీ ఆయన కాపాడుకోవడం లేదు అన్నారు.దొంగల ముఠాలో చేరి ఈరోజు ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతుంటే ఎంతో బాధ వ్యక్తం చేశ%శీ%కాంగ్రెస్ పార్టీ లో ఉన్నప్పుడు బిఆర్ ఎస్ పార్టీ గురించి విమర్శించిన పెద్దమనిషి ఈ రోజు అదే పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తారా ?అన్నారు గతంలో పలు మార్లు మంత్రిగా నియమించింది మొన్నటి వరకు పీసీసీ అధ్యక్షుడు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా ? వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కామెంట్స్ దయ్యాలు వెడలు వల్లించినట్టు ఉన్నాయి అన్నారు ఈ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులను చుస్తేనే అర్ధమవుతుంది.అన్నారు.మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని మీరు బంగారు తెలంగాణా చేస్తానని అప్పుల కుప్పగా మార్చారు.అసెంబ్లీ సమావేశాలు సినిమాలతో పోలుస్తున్నారు...అన్నారు కాంగ్రెస్ వాళ్ళు రైతు రుణమాఫీ చేయరు వీళ్ళ వల్ల కాదు అన్నావు కాని రైతు రుణమాఫీ చేయించి చూపించాం.అన్నారు. మీరు పది సంవత్సరాల్లో చేయ లేనిది మేము ఒక సంవత్సరంలోనే చేసి చూపించాం అన్నారు. ప్రభుత్వం వచ్చి ఏడాది మాత్రమే గడిచింది ఇంకా నా లుగు సంవత్సరాలు ఉన్నాయి అన్నారు.అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం అసలు సినిమా అప్పుడు చూపిస్తాం అన్నారు. పాప్ కార్న్ పై జి ఎస్టీ పెంచిన కేంద్ర ప్రభుత్వం గురించి బీజేపీ నేతలు మాట్లాడాలి అన్నారు..ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, మిర్జా అజీజ్జుల్లా బేగ్, కూర వెంకట్, బొమ్మతి విక్రం, డాక్టర్ పులి అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్, సురేందర్, మొహమ్మద్ సమాద్, బాబా భాయి, నల్ల సత్యనారాయణ, ఇనుగుల రాంప్రసాద్, యూసఫ్, గౌస్, గాండ్ల స్రవంతి, కోడిపాక గణేష్, బి.శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కప్ 2024 కరాటే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిన మహర్షి

## స్కూల్ విద్యార్థిని భూక్యా సౌమ్య

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 21**



రాష్ట్రస్థాయి చీఫ్ మినిస్టర్ కప్ 2024 మహర్షి స్కూల్ విద్యార్థిని భూక్య సౌమ్య భార్గవి ఎంపిక అయ్యారు. డివైఎఫ్ఓ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ఎన్ టీ ఆర్ స్టేడియంలో జిల్లా ఎస్పీ అద్వైత్ కుమార్ సింగ్ నేతృత్వంలో చీఫ్ మినిస్టర్ కప్ 2024 కరాటే జిల్లా స్థాయి పోటీలను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది, ఈ పోటీలో మహర్షి విద్యాలయ సిబిఎస్సి హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న బాలు తండా హరిదాస్ తండా రాజోలు కురవి మండలానికి చెందిన భూక్య సౌమ్య భార్గవి సీఎం కప్పు కరాటే జిల్లా స్థాయిలో అందరి 54 కిలోల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించింది.. తరువాత జరగబోయే ఈ కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విజయానికి మరియు రాష్ట్రస్థాయి ఎంపికకు విశేషంగా కృషి చేసిన మహర్షి విద్యాలయ కరాటే కోచ్ మరియు కరాటే అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ ఎండి అమీర్ పాషా మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ ఎం సుధాకర్ రెడ్డి మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ కు ఎంపికైన అమ్మాయి తల్లిదండ్రులు ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత భూక్య బాలునాయక్ స్వర్ణలతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా స్కూల్ యాజమాన్యం భూక్య సౌమ్య భార్గవికి చదువుతోపాటు క్రీడల్లో కూడా విశేషంగా రాణిస్తున్నందుకు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు భవిష్యత్తులో ఇంకో ఎన్నో మోడల్స్ సాధించి తల్లిదండ్రులకు గురువులకు మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని మరి ఆమె ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు

### పాల్వంచ మండల కేంద్రంలో పృథ్విరాజ్ చౌహాన్ విగ్రహ ప్రతిష్టకు స్థలం

## కేటాయించాలి

**సేవాలాల్ యువసేన జిల్లా అధ్యక్షుడు భరత్ భానోత్**

**తొలి సమయం ఇల్లందు డిసెంబర్ 22:**



భారత హైందవ ధర్మ వీరుడు పృధ్విరాజ్ చౌహాన్. క్రీ" శ" 1149 ఉత్తర భారత దేశంలో అజ్మీర్. ఢిల్లీ రాజ్యాలను పరిపాలించారు. చౌహాన్ వంశస్థులు చెందిన అయినా 20 సంవత్సరాల లో 1169లో పట్టాభిషేకం పొంది ఎందరు రాజ్యమును ఓడించి వారి రాజ్యాలను కైవసం చేసుకున్నారు 1191లో షాపుద్దీన్ ఘోరీ మహమ్మద్ ఇరాన్ కైబర్ పంజాప్ పై1.20 లక్షల సైనికులతో ఢిల్లీపై దండయాత్ర కు వచ్చారు. పృధ్వీరాజ్ చౌహాన్ 150 మంది రాజులను ఏకం చేసి మూడు లక్షల సైనికులు గోరి మహమ్మద్ పై దండయాత్రకు దిగాడు. మహమ్మద్ గౌరిపై పృధ్వీరాజ్ చౌహాన్ ఓడిపోయాడు. తదానంతరం పృధ్వీరాజ్ చౌహాన్ మరియు అతని స్నేహితుడిని బంగ్లాదేశ్ లో యుద్ధ సైనికులు గా బంధించారు. పృధ్వీరాజ్ చౌహాన్ కళ్ళల్లో అగ్ని సూలాలతో పొడిచారు. గుడ్డివాడైన. అందుడైన పృధ్వీరాజ్ చౌహాన్. బాణం విసిరి గోరి మహమ్మద్ ను చంపినాడు. అతనిని చంపి పృధ్వీరాజ్ చౌహాన్ వీరమరణం పొందినారు అలాంటి మహోన్నత వ్యక్తి ఢిల్లీని పరిపాలించిన చివరి హిందూ రాజు. పృధ్వీరాజ్ చౌహాన్ గారి విగ్రహాన్ని పాల్వంచ మండల కేంద్రంలో ప్రతిష్టించాలని సేవాలాల్ సేన డిమాండ్ చేస్తుంది

### నర్సంపేటలో లావని పట్టా భూములే లక్ష్యంగా

# “రియల్ ఎస్టేట్ వేటగాళ్ళు”

**- లావని పట్టా రైతులకు ఎర వేస్తూ.. ఆ భూములను ప్లాట్స్ చేస్తూ అమ్ముకొంటున్నారు**

**- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**

**- ఆ వ్యాపారులకు కళ్లెం వేసేది ఎవరు**

**- -అసైన్డ్ భూములపై కన్నీస్తే కఠిన చర్యలు తప్పవు**

**- నర్సంపేట తహసిల్దార్ రాజేష్**

**నర్సంపేట తొలి సమయం:**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి కనపడితే చాలు దానిపై డాక్యుమెంట్ పేపర్లు సృష్టిస్తున్నారు లావని భూమి పట్టా భూమి యాజమాని ఎవరు అనేది తెలుసుకుంటున్నారు భూమి పూర్వ పరాలు తెలుసుకొని దానిని రియల్ ఎస్టేట్ గా మారుస్తున్నారు... ఇటీవల నర్సంపేట పట్టణంలోని నెక్కొండ ప్రధాన రహదారి పక్కనే సర్వేనెంబర్ 601 అసైన్డ్ భూమికి దారి ఏర్పరిచి కాకతీయ నగర్ కు ఆనుకుని ఉన్న ఇదే సర్వేనెంబర్ రెండెకరాల పట్టా భూమి కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఏకంగా అసైన్డ్ భూమిలో మొరం పోసి రోడ్ ఏర్పాటు చేశారు... దీని పక్కనే ఐదు సంవత్సరాల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేశారు... ఇంత జరిగిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం అంతర్యమేంటి అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి, జవాబు చెప్పవలిసిన అధికారుల్లో పారదర్శకత లేక పోవడం తో జనం విస్మయానికి గురి అవుతున్నారు చూసి చూడనట్టు అధికారులు వివరించడం కాసుల కొరకు కక్రుత్తి అనే టాక్ వైరల్ అవుతోంది లిప్రభుత్వం భూమిపైన కన్నేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కళ్లెం వేసేది ఎవరు అనే మిలియన్ డాలర్ల విలువ జేసే ప్రశ్నలకు జవాబు దొరుకక పోవడం పై సర్వత్రా



చర్చనీయంశంగా మిగిలి పోతోంది అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ భూమి అన్యక్రాంతమవుతున్న సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం



లేదు.. పట్టణంలోని సర్వేనెంబర్ 111, 702,601 ప్రభుత్వ భూమిని గుర్తించి కొంతమంది ప్రజా ప్రతినిధుల అండదండలతో ప్రభుత్వ భూమి అన్యక్రాంతం గురైంది దానిని వెంటనే గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టులు కోరినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోలేదు, ప్రభుత్వ భూములను కబ్జా చేసే భూ బకాసులకు కళ్లెం వేసేది ఎవరు అని నర్సంపేటతహసిల్దార్ రాజేష్ తొలి సమయం ప్రతినిధి వివరణ కోరగా కుటుంబ పోషణ కొరకు ప్రభుత్వ భూమిని యజమానికి అప్పగిస్తే అట్టి అసైన్డ్ భూమి అమ్ము కొనడానికి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి అది చట్ట రీత్యా నేరమని, ప్రభుత్వ భూములపై ఎవరైనా కబ్జకు పాల్పడితే వారిపైన చట్టరీత్యా చర్యలు చేపడతామని నర్సంపేట తహసిల్దార్ రాజేష్ వివరణ ఇచ్చారు..

# ఎమ్మెల్యే చేతుల మీదుగా 80 లక్షలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ



**తొలి సమయం ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 22:**
వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు మరియు మున్సిపాలిటీ పరిధిలోని 80 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈరోజు వైరా నియోజకవర్గ కేంద్రంలో నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజల సంక్షేమమే పార్టీ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది అని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. భూభారతి అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కని విని ఎరగని రీతిలో సిసి రోడ్లు, బీటీ రోడ్లు కొన్ని కోట్ల రూపాయలు శాంక్షన్ చేపించి వర్కులు చేయించడం అరిగింది అన్నారు. అదేవిధంగా వివిధ గ్రామాలకు అనుసంధానం చేస్తూ లింకు రోడ్లను కూడా పనులు పూర్తిచేయడం జరిగింది వైరా నియోజకవర్గ ప్రజలకు నా వంతుగా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేసుకుంటూ వెళుతున్నాను తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అదేవిధంగా రానున్న రోజుల్లో సంక్రాంతి కల్లా అర్హుడైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుంది వివరించారు. ఈ ప్రజా పాలనలో ప్రజలే పాలకులుగా వ్యవహరించాలనే సదుద్దేశంతో ఈ ప్రభుత్వం నడుస్తోంది ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా తోడు ఉంటుందని హామీ ఇస్తున్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వైరా శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల వడ్డే నారాయణ , కారేపల్లి తెల్లారి చంద్ర ప్రకాష్ , జూలూరుపాడు మంగీలాల్ ,ఎన్కూర్ స్వర్ణ నరేందర్, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ నాయకులు దొడ్డ పుల్లయ్య, పమ్మి అశోక్ , నరవనేని అశోక్ , మట్టూరు వెంకటేశ్వరరావు , పొదిలి హరినాథ్, పనితి శీను, ఇటుకల మురళి,చప్పిడి వెంకటేశ్వర్లు, జవాజి నాగరాజు , మట్టూరి కృష్ణారావు, పాలేటి నరసింహారావు, తేలూరు వీరయ్య, కొప్పురావూరి శబరినాథ్, ఎస్కే సైదా సూరంపల్లి రామారావు, పెదప్రోలు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సేవలను అందజేయడంలో
# ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైంది

**ఆశా వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికొత్సవంలో ఏం.ఎల్.ఏ. నాయిని**





**తొలి సమయం హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 22:**
హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐ ఎన్ టి యు సి ఆశా వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికొత్సవం జరిగింది. ఐ ఎన్ టి యు సి అనుబంధ సంఘం ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మైముదా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు మరియు ముఖ్య అతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి గారిని ఆశా వర్కర్లు శాలువాతో సన్మానించారు. అనతరం మొదటి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైందని అన్నారు . గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలందించేందుకు ఆశాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు మీకు ఏ సమస్యలు ఉన్నా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లను అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆశావర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూర వెంకట్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**తొలి సమయం ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 22**
ఖమ్మం నగరం దిన దినాభివృద్ధి చెందుతున్న నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 57వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ టీయూఎఫ్ఐడీసీ రూ.100 కోట్ల నిధులతో ఖమ్మం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. దీన్లో భాగంగా చారిత్రక ఖిల్లా అభివృద్ధికి రూ.15 కోట్లతో రోప్ వే నిర్మాణం చేపడతామన్నారు.వీటికి అదనంగా మరో 15 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి అడిగామన్నారు. తద్వారా నగర ప్రజలతో పాటు చుట్టుపక్కల వారికి పర్యాటకంగానూ అనువుగా ఉంటుందన్నారు. దీనికి తోడు వెలుగుమట్ల అర్బన్ పార్కు 550 ఎకరాలను పూర్తిగా అభివృద్ధి చేసి భవిష్యత్తులో దానిని జంతుప్రదర్శనశాలకు అనువుగా మార్చనున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నగరంలో క్రీడల అభివృద్ధి కోసం ఆధునిక సింథటిక్ రన్నింగ్ ట్రాక్ కు 8.5 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దీంతోపాటు నగరంలో మోడరన్ శ్లాటర్ హౌస్ నిర్మాణం కోసం రూ. 8 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాపర్తి నగర్ నుంచి డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్డు కోసం రూ.1.15 కోట్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీటితోపాటు నగరంలోని అన్ని డివిజన్లలో పలు రోడ్లు డ్రైన్ల నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయించి, పనులు కూడా మొదలుపెట్టినట్టు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రూ.220 కోట్లతో తాగునీటి సరఫరా పథకం మంజూరు. ఖమ్మం నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని వారి దాహార్తిని తీర్చడం కోసం రూ .220 కోట్లతో తాగునీటి సరఫరా అభివృద్ధి పథకం మంజూరు చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీనిలో భాగంగా రెండు కోట్ల 60 లక్షల లీటర్ల సామర్థ్యం గల 18 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడతామన్నార. దీంతోపాటు నగరంలో అంతర్గతంగా 200 కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఫలితంగా 23,200 కొత్త నీటి కుళాయిల మంజూరుకు అవకాశం లభిస్తుందన్నారు.రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థకు శ్రీకారం ఖమ్మం నగరంలో అమృత్ పథకం కింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ పథకం ఇప్పటికే మంజూరు అయిందని పనులు త్వరలో మొదలుపెట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతోపాటు రానున్న రోజుల్లో సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం, వరద నివారణ చర్యల డిపిఆర్లు తుది దశలో ఉన్నట్లు వెల్లడించారు. వీటితోపాటు మున్నేరు వరద బారిన పడకుండా అవసరమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సంప్రదించి నిపుణుల కమిటీకి పంపినట్లు వెల్లడించారు.

## జర్నలిస్టు భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించిన మంగళపల్లి హుస్సేన్



**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 22 :**
మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన జర్నలిస్టు యాసారపు భాస్కర్ మాతృమూర్తి యాసారపు లక్ష్మి ఇటీవల మరణించడంతో ఆదివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు శ్రీరామ్ నవీన్, కుతాటి రమేష్, బొల్లు మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళిని కబళిస్తున్న
# కర్బన ఉద్గారాలు ..

కర్బన ఉద్గారాలు అనేక రకగాల అనర్థాలకు హేతువు అవుతు న్నాయి. భూతాపం పెరిగిపోవడానికి, వరదలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి ప్రధాన కారణం వాతావరణంలోకి వెలువడుతున్న ఈ కర్బన ఉద్గారాలే. అడవుల నరికివేత, గనుల తవ్వకం, బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు, ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు, వంటచెరకు వినియోగం..ఇవన్నీ కర్బన ఉద్గారాలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఫలితంగా, వాతావరణ సమతుల్యత రోజు రోజుకు మరింతగా దెబ్బతింటోంది. ఈ కర్బన ఉద్గారాల వల్ల భూమి పొడిబారుతోందంటూ వెలువడిన ఓ తాజా అధ్యయనం.. మానవాళికి పొంచి ఉన్న పెనుముప్పును కళ్లకు కడుతోంది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో రెండు రోజుల క్రితం ఎడారీకరణ నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై జరిగిన ఐక్య రాజ్యసమితి సదస్సు (యుఎన్ సిసిడి) ఓ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం..గత 30 ఏళ్లలో 77 శాతం భూమి పొడి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని, భూగోళంపై పొడి నేలల సంఖ్య 43 లక్షల చదరపు కిలోమీటర్లు పెరిగింది. ఇది మొత్తం భూభాగంలో 40 శాతం పైమాటే. కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టకపోతే పెద్దయెత్తున భూములు పొడిబారిపోతాయంటూ నివేదిక హెచ్చరించింది. ఆసియా, మధ్య ఆసియా, పశ్చిమ అమెరికా, బ్రెజిల్, యూరప్‌లోని ప్రాంతాలకు ఎడారీకరణ ముప్పు పొంచి ఉందంటూ చేసిన హెచ్చరిక కలవరం కలిగించేదే. కర్బన ఉద్గారాల కారణంగా పొడిబారి, ఎడారీకరణకు గురవుతున్న నేలల్లో నివసించే వారి సంఖ్య ఇప్పటికే 230 కోట్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2100 నాటికి బాధిత జనాభా సంఖ్య 500 కోట్లకు చేరుకునే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే దక్షిణ సూడాన్, టాంజానియా దేశాలు పొడిబారిన నేలల వల్ల తలెత్తే దుష్పరిణామాలకు లోనవుతున్నాయి. కరవుకు గురైన ప్రాంతాలలో వర్షం పడితే అక్కడి నేలలు మళ్లీ సారవంతం కావచ్చు. కానీ పొడి వాతావరణం భూములను కబళిస్తే అవి సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని సదరు సదస్సు హెచ్చరించిన నేపథ్యంలో కర్బన ఉద్గారాల విడుదలకు ప్రపంచ దేశాలు తక్షణమే నడుం బిగించవలసి ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్ కే పరిమితం చేయాలని ప్రపంచ దేశాలు చాలా ఏళ్ల క్రితమే పారిస్ ఒప్పందం ద్వారా ప్రతినబూనాయి. కానీ ఈ లక్ష్యసాధన దిశగా చేస్తున్న కృషి మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఈ శతాబ్దాంతానికి భూతాపం 3.1 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే ప్రమాదం గోచరిస్తోంది. కర్బన కాలుష్యం పెచ్చుమీరడానికి ధనిక దేశాలే కారణం. వీటిలో చైనా, అమెరికా, ఇండియా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇండియా విషయానికొస్తే, శిలాజ ఇంధనాల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్న కారణంగా 48 శాతం మేరకు కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి విడుదలవు తున్నాయి. దీనికి పరిష్కారం సౌర, పవన విద్యుత్ వైపు మొగ్గు చూపడమే. మన దేశం ఈ దిశగా ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తోంది. మరో ఆరేళ్లలో కర్బన ఉద్గారాలను 45 మేరకు తగ్గించుకోవడం, శిలాజేతర ఇంధన వనరుల నుంచి 50 శాతం విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని అందిపుచ్చు కోవడం లక్ష్యంగా నిర్దేశిరచుకుంది. వాతావరణ కాలుష్యం పెచ్చుమీరుతున్న నేపథ్యంలో ప్రభు త్వాలు శాస్త్రవేత్తల సహకారంతో ముందడుగు వేయవలసిన అవసరం ఉంది. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని అరికట్టేందుకు జీవ ఇంధనాలవైపు దృష్టి సారించడం మన ముందున్న ఓ పరిష్కార మార్గం. ఇంధన వినియోగంలో హైడ్రోజన్ వాటా పెంచడం మరో పరిష్కారం. అలాగే గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, భూగర్భంలో నిక్షిప్తం చేసేందుకు శాస్త్రవేత్తలు పేర్కొంటున్న 'కార్బన్ కాప్చర్, స్టోరేజీ' పరిజ్ఞానాన్ని కూడా ప్రభుత్వాలు పరిశీలించాలి.

## ఇదెక్కడి ధర్మం..ఇదెక్కడి నీతి

మ ఎజెండా అమలుకు అడ్డొచ్చిన ఎవరినీ బీజేపీ, సంఘ్ పరివార్ సులభంగా వదిలిపెట్టదు. అది ఎలా వేటాడి ..వేధిస్తుందో చెప్పటానికి గుజరాత్ మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్ ఉదంతం పెద్ద ఉదాహరణ. 27 సంవత్సరాల క్రితం పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిని నేరం ఒప్పుకోవాలని ప్రమాదకర ఆయుధాలతో, కరెంట్ షాక్‌లతో టార్చర్ పెట్టారన్న కేసులో సంజీవ్ భట్‌ను నిర్దోషిగా గుజరాత్‌లోని పోర్‌బందర్ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఇటీవల ప్రకటించింది. ప్రాసిక్యూషన్ సందేహింపజాలని సాక్ష్యాధారాలు చూపలేక పోయిందని, ఒక ప్రభుత్వ అధికారి ప్రాసిక్యూషన్‌కు సరైన అనుమతి తీసుకోలేదని కోర్టు తప్పుబట్టింది. కాగా రెండున్నర దశాబ్దాలకు పైన తనపై నమోదైన అభియోగాలు తప్పుడువని నిరూపించుకోడానికి పోలీస్ అధికారి భట్ పడ్డ వ్యయప్రయాసలు, ఎదుర్కొన్న మానసికవ్యధ మాటల్లో చెప్పలేం. ఇక్కడితోనే న్యాయ పోరాటం ఆగిపోయిందని, భట్ పూర్తిగా బయటపడ్డారనుకోవడానికి వీల్లేదు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101